జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 27-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 230 పేజీలు: 4 వెల : రూ.7

# మురిసిన మువ్వన్నెల జెండా

* ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు
* జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కలెక్టర్
* ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
* అలరించిన శకటాల ప్రదర్శన
* ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



**శ్రీకాకుళం, జనవరి 26 (వార్త):** 76వ గణతంత్ర వేడుకలు జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూడు రంగుల జెండాతో మురిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్పీ కేవీ మహేశ్వం రెడ్డితో కలిసి పోలీసుల పరేడ్‌లో పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా ప్రగతిని తెలియజేసే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలను సత్కరించారు. జిల్లాలో ఉత్తమ సేవలందించిన 235 మంది ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 2047 విజన్ లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్, ఏఎస్పీ కేవీ రమణ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, ఉప కలెక్టర్ పద్మావతి, డీపీవో భారతి సౌజన్య, డీఎస్పీలు వివేకానంద, శేషాద్రి, శ్రీకాకుళం తహశీల్దారు ఎం.గణపతిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.














# జలసమాధి

* కబళించిన వంశధార
* నదిలో స్నానానికి దిగి ఇద్దరి మృతి
* కళింగపట్నంలో విషాదం





**శ్రీకాకుళం క్రైం, జనవరి 26 (వార్త):** గార మండలం కళింగపట్నానికి చెందిన పొట్నూరు కృష్ణచైతన్య (29), ముంత దేవీప్రసాద్ (20) ఐదుగురు స్నేహితులతో కలిసి ఆదివారం ఉదయం వంశధార నదిలో స్నానానికి వెళ్లారు. సముద్ర పోటు ఉండడంతో నదిలో నీరు ఎక్కువ కావడం, స్నానం చేసే ప్రదేశం లోతుగా ఉండడం, వారికి ఈతరాకపోవడంతో కృష్ణ చైతన్య, దేవీప్రసాద్‌లు మునిగిపోయారు. వారు కేకలు వేయడంతో తోటి స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అప్పటి వరకూ సరదాగా గడిపిన స్నేహితులు స్నేహితులు విగతజీవులుగా మారారు. వెంటనే తోటిస్నేహితులు కన్నీరుమున్నీరై ఆ రెండు కుటుంబాలకు సమాచారం అందించారు. కుమారుల మృతితో ఆ రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. కళింగపట్నానికి చెందిన పొట్నూరు నాగేశ్వరరావు, ఉమామహేశ్వరి దంపతుల కుమారుడు కృష్ణచైతన్య సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ ఇటీవల సెలవులకు గ్రామానికి వచ్చాడు. అతనికి భార్య, ఎనిమిది నెలల వయస్సు గల కుమార్తె ఉన్నారు. అదే గ్రామంలోని యాతపేట కాలనీకి చెందిన ముంత పైడిరాజు కుమారుడు దేవీ ప్రసాద్ సీమెన్‌గా పని చేస్తూ.. సెలవుపై ఈ నెల ఒకటిన ఇంటికి వచ్చాడు. కుటుంబీకుల రోదనలతో కళింగపట్నం విషాదంలో మునిగిపోయింది. గార ఎస్ఐ ఆర్.జనార్దనరావు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన జరిగిన తీరుపై ఆరాతీశారు.

## బొబ్బిలిపేటలో

# మర్డర్

* వైసీపీ కార్యకర్త చంద్రయ్యను హత్య చేసిన అగంతకులు
* పోలీసులకు కుటుంబీకుల ఫిర్యాదు
* నలుగురిని విచారిస్తున్న పోలీసులు



**ఆమదాలవలస/శ్రీకాకుళం క్రైం, జనవరి 26 (వార్త):** వైసీపీ కార్యకర్త గురుగుబిల్లి చంద్రయ్య (48) హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఇంటర్ చదువుతున్న కుమార్తెను ఆమదాలవలస నుంచి తీసుకువచ్చేందుకు శనివారం సాయంత్రం బొబ్బిలిపేటలోని ఇంటి నుంచి బైక్‌పై చంద్రయ్య వెళ్లాడు. తండ్రి రాకపోవడం, ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో కుమార్తె ఇంటికి వచ్చేసింది. రాత్రయినా చంద్రయ్య ఇంటికి రాలేదు. దీంతో భార్య ఈశ్వ రమ్మ, బంధువులతో కలిసి చంద్రయ్య కోసం గాలించారు. అర్ధరాత్రి సమయానికి గ్రామ సమీపంలోని బగ్గోడి చెరువు గట్టు పక్కన పొలంలో విగత జీవిగా కనిపించాడు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందజేశారు. అర్ధరాత్రి ఎస్ఐ బాలరాజు, సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. ఆదివారం ఉదయం శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, ఆమదాలవలస, శ్రీకాకుళం వన్ టౌన్ సీఐలు పి.సత్యనారాయణ, పైడిపునాయుడు క్లూస్ టీమ్‌తో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి ఆరా తీశారు. మృతదేహం తలపై బలమైన గాయాలతో పాటు శరీరంపై చిన్న చిన్న గాయాలు ఉన్నట్టు గుర్తించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు హత్యకేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బలరాజు తెలిపారు. చంద్రయ్య మృతదేహం ఉన్న పరిసర ప్రాంతాల్లో ఖాళీ బీరుసీసాలు కనిపించాయి. అయితే గ్రామస్థుల సమాచారం మేరకు గ్రామంలోని నలుగురిని పోలీసులు విచారిస్తున్నట్టు తెలిసింది.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నౌపడ వైద్యాధికారిణి పరిమళకు అవార్డు

**సంతబొమ్మాళి, జనవరి 26 (వార్త):** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ పరిమళా ఆదివారం ఉత్తమ వైద్యాధికారిణిగా అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీకాకుళంలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. నౌపడ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

# వాడవాడలా గణతంత్ర వేడుకలు

**పలాస, జనవరి26 (వార్త):** 76వ జాతీయ గణతంత్ర వేడుకలను వాడ వాడలా పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలో ఆది వారం ఘనంగా నిర్వహించారు. పలాసలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, పలాస తాసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి, కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసంత్ కుమార్, కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ జెండా ఆవిష్కరించారు. అలాగే రంగోయి, పెద్దంచల, బంటు కొత్తూరు, బ్రాహ్మణతర్ల, టెక్కలి పట్నం, బొడ్డపాడు తదితర ప్రాంతాల్లో రిపబ్లిక్ డే నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే రంగోయి పాఠశాలలో, బొడ్డపాడు సచివాలయంలోనూ రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎంసీ చైర్మన్ పోతనపల్లి గుణవతి, ఉపాధ్యాయరాలు తులసి, జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం వీర్రాజు, పిడి రాంజీ, కిక్కర ఢిల్లీరావు, గర్తం తులసిరావు, మురుపింటి ధనలక్ష్మి, బొడ్డు దుష్యంత్, మురుపింటి కుమార్ రాజ్, సారా జోగారావు, మామిడి కమల, రెయ్య పాపారావు,



బొడ్డు జగన్, రాజాం గుణవంతు, పోతనపల్లి ఆనందరావు, గేదెల చిన్నారావు, గేదెల నారాయణ, తామాడ అప్పారావు, పుచ్చ దుర్యోధన, బొడ్డు శ్రీను, బైనపల్లి భీమారావు, బైనపల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



**మందస, జనవరి 26(వార్త):** భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మందస మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో జెండావందనం చేశారు. ఆయా చోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యమన్నారు. భారతవని స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి ఎందరో మహానుభావులు అమరులయ్యారన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హైమావతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పైల సూర్యనారాయణ, ఎంపీపీ డొక్కరి దానయ్య, ఏఓ బూరగాన రుషేశ్వరరావు, పోలీసు స్టేషన్లో ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం ఆవరణలో అధ్యక్షుడు అంపోలు రామానందం, కార్యదర్శి వాయిలపల్లి నారాయణరావు, కొల్ల పాపారావు, మజ్జి బాబురావు, కొర్ల వాసుదేవరావు, కొర్ల పాపారావు, శిష్టు నబీన్ చంద్ర, ఉప్పాడ రాజారావు, డి. విశాలాక్షి, డి.సరస్వతి జాతీయజండా వందనం చేశారు. ఉద్దాన, గిరిజన, మైదాన పల్లపు ప్రాంతాల్లోని హరిపురం, భేతాళపురం, బహడపల్లి, అంబుగాం, జీఆరప్పురం, కిల్లోయి, పట్టులోగాం తదితర ప్రాంతాల్లో రిపబ్లిక్డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోగా సూర్యనారాయణ

**మందస, జనవరి 26(వార్త):** మందస ఎంపీడీఓగా పని చేస్తున్న పైల సూర్యనారాయణకు ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు వచ్చింది. రిపబ్లిక్డే సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. విధులను బాధ్యతాయుతంగా నిర్వ హించడంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో ఆయన ముందంజలో ఉన్నారు. ఆయన కృషి, పట్టుదల, అంకితభావం గుర్తించిన ఉన్నతాధికారులు సూర్యనారాయణను అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మందస ఎంపీడీఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది ఆయనను అభినందించారు.



## అనాధాశ్రమంలో రిపబ్లిక్ డే వేడుకలు

**సోంపేట, జనవరి26(వార్త):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను "సీతయ్య ఫౌండేషన్" అనాధాశ్రమంలో ఆదివారం నిర్వహించారు. ఆశ్రమ విద్యార్థులు, వృద్ధులకు బిస్కెట్స్, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు గుల్ల మోహనరావు, రమేష్, సభ్యులు సానాగణేష్ (కన్న), కిమ్మోజి డిల్లేశ్వరరావు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

*** స్థానిక టీడీపీ నేత కోసం సచివాలయ సిబ్బంది అత్యుత్సాహం * సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ ఎండలో నిరీక్షణ * రిపబ్లిక్ డే రోజు ప్రజాప్రతినిధులకు అవమానం**

**సంతబొమ్మాళి, జనవరి26 (వార్త):** నౌపడ సచివాలయంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో సచివాలయ సిబ్బంది ప్రోటోకాల్ ఉల్లంఘించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాల్సి ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకుల మెహర్బానీ కోసం ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిపారు. అలాగే ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్ కాదు ఎంపీటీసీ కాదు కనీసం వార్డ్ నెంబర్ కూడా కాదు అలాగని మాజీ ప్రజాప్రతినిధి కూడా కాదు కేవలం అధికార పార్టీలో ఉన్న స్థానిక టిడిపి నాయకుడు కోసం భారత గణతంత్ర దినోత్సవం రోజున సచివాలయ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించి అభాసుపాలయ్యారు. సదరు టిడిపి నేత రాక కోసం స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఎంపీపీని ఎండలోనే నిరీక్షింపజేయించారు. ఎంతసేపటికి ఆ టీడీపీ నేత రాకపోవడంతో అసహనంతో ప్రజా ప్రతినిధులు వెనుదిరిగారు. వివరాల్లోకి వెళితే.. నౌపడ సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించడానికి స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ప్రజాప్రతినిధులకు, ఇతరులకు పంచాయతీ కార్యదర్శి ఉమాపతి ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణకు స్థానిక సర్పంచ్ భర్త, మాజీ సర్పంచ్ పి.రవి కుమార్ రెడ్డి, ఎంపీటీసీ భర్త, మాజీ ఎంపీటీసీ లోపింటి రాములు, మాజీ ఎంపీపీ భర్త మాజీ సర్పంచ్ కర్రి విష్ణుమూర్తి, పలువురు వార్డ్ మెంబర్లు హాజరయ్యారు. వీరందరూ జాతీయ జెండా ఆవిష్కరణకు సిద్ధమవగా రెండు నిమిషాలు ఆగండి ఓ టిడిపి నాయకుడు వస్తారని పంచాయతీ కార్యదర్శి ఉమాపతి చెప్పారు. దీంతో ప్రజా ప్రతినిధులు అందరూ ఎండలో నిరీక్షించారు. సుమారు గంట సమ యం అవుతున్న సదరు టిడిపి నేత రాలేదు. అయినా జెండా ఆవిష్కరణకు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ససేమిరా అనడంతో ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. జెండా ఆవిష్కరణలో ప్రోటోకాల్ పాటించరా. సదరు టిడిపి నేత ఎప్పుడు వస్తే మాకు కూడా అప్పుడే పిలవవచ్చు కదా, విద్యార్థులను ఎండలో నిలబెట్టి, మమ్మల్ని పిలిచి అవమానించడం ఏమిటని సచివాలయ సిబ్బందిని నిలదీశారు. సచివాలయ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు. సచివాలయ సిబ్బంది తీరుపై స్థానికులు మండిపడడంతో పంచాయతీ కార్యదర్శి ఉమాపతి, సిబ్బంది సర్పంచ్ ఇంటికి వెళ్లి తమ సమస్యను చెప్పి జెండా ఆవిష్కరణకు సచివాలయానికి తీసుకువచ్చారు. అప్పటికీ సదరు టిడిపి నేత రాకపోవడంతో ఈ విషయం విలేకరులు దృష్టికి రావడంతో అక్కడికి వెళ్లి ఫోటోలు తీయగా వెంటనే 10.45 నిమిషాలకు సర్పంచ్ భర్త మాజీ సర్పంచ్ పి.రవికుమార్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సదరు టిడిపి నేత పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిను భయపెట్టడం వల్లే ఇలా అధికారులు చేస్తున్నారని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. గణతంత్ర దినోత్సవ పకడ్బందీగా చేపట్టాలని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రోటోకాల్ పాటిస్తూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జేసీ ఆదేశించినప్పటికీ నౌపడ సచివాలయ పరిధిలో ప్రోటోకాల్ ఉల్లంఘించడంపై బహిరంగ విమర్శలు వినిపించాయి.





## రహదారి నిబంధనలు తప్పక పాటించాలి

**మందస, జనవరి 26(వార్త):** ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పక పాటించాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. మందస పట్టణంలో రహదారి నియమాలపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండా లని, అందుకు అనుగుణంగా వాహనాల నడపాలన్నారు. వాహనానికి సంబం ధించిన అన్ని రకాల పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఉంచుకోవాలని, నిబంధనలకు భిన్నంగా రోడ్డుపై అధిక శబ్దంతో హారన్ మోగిస్తూ అతి వేగంగా వాహనాన్ని నడప వద్దని కోరారు. వాహన దారులు నిబంధనలకు భిన్నంగా వ్యవరిస్తే మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. వాహనాలను అతివేగంగా నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని రోడ్డు ప్రమాదాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని హితవు పలికారు. ర్యాలీలో నినాదాలు చేస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. హెల్మెట్ ధరించడం వలన ప్రయోజనాలు వివరిం చారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మల్టీమీడియాలో విద్యార్థిని సౌమ్య ప్రతిభ



**మందస, జనవరి 26(వార్త):** మందస మండలంలోని జీఆర్ పురం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని బరాటం సౌమ్య రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. 10వ తరగతి చదువుతున్న సౌమ్య మల్టీమీడియాలోని వీర గాథలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని సాధించింది. ఈ మేరకు అవార్డును సమగ్ర శిక్ష (విజయవాడ) ప్రాజెక్టు స్టేట్ డైరక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సౌమ్య, ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతికి అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన సౌమ్యకు ప్రిన్సిపాల్ వాసంతితో పాటు ఉపాధ్యాయులు, కేజీబీవీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సంఘ భవనం నిర్మాణానికి ఆరు నెలల్లో స్థలం

### రిపబ్లిక్ వేడుకల్లో కార్పోరేటర్ హామీ



**సోంపేట, జనవరి 26 (వార్త):** ఎర్రముక్కాం విశాఖ వాడబలిజ సంక్షేమ సంఘం శాశ్వత భవనం నిర్మాణానికి ఆరు నెలల్లో 100 గజాల స్థలాన్ని ఇస్తానని గాజువాక 65 డివిజన్ కార్పోరేటర్ బైపల్లి గాంధీ ఎర్రముక్కాం గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సోంపేట మండలం ఎర్రముక్కాం వైజాగ్ గ్రామ వాడబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భర్తు శాంతారావు ఇంటి వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ సోల్జర్ పొట్టి దేవ భూషణం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జరిగిన సమా వేశంలో గాంధీ మాట్లాడుతూ గ్రామం పేరుతో వైజాగ్‌లో సంఘం ఏర్పాటు చేసి అనేక దశాబ్దాలుగా ఇక్కడ మనవారి కష్ట సుఖాల్లో అండగా ఉంటున్నారని పేర్కొ న్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌తో చర్చించి భవన నిర్మాణానికి స్థలం ఎంపిక చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘ అధ్యక్షులు పొట్టి లింగ రాజు, సభ్యులు పాల్గొన్నారు.

## లోహరిబందలో వ్యక్తి ఆత్మహత్య

**మందస, జనవరి 26(వార్త):** పెద్దలోహరిబంద గ్రామానికి చెందిన తాళ్ల జానకిరావు అనే వ్యక్తి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతర ప్రాంతాల్లో పని చేస్తుండే జానకిరావు సంక్రాంతికి ఇంటికి వచ్చాడు. నిత్యం మద్యం సేవిస్తూ, కుటుంబీకులతో తరచూ గొడవ పడుతుండేవాడు. యథావిధిగా మద్యం తాగి ఇంటికి రావడంతో కుటుంబసభ్యులు నిలదీశారు. వారితో గొడవ పడి.. బయటకు వెళ్లిపోయాడు. ఇంటిలో గొడవలు పడుతూ పలుమార్లు బయటకు వెళ్లిపోవడంతో జానకిరావుకు అలవాటుగా మారింది. దీంతో కుటుంబసభ్యులు ఏదో ఒక టైంనకు వస్తాడని ఆశించారు. ఉదయాన్నే కొడుకు, అల్లుడు వెదకడానికి వెళ్లిగా, వారి తోటలోనే పనస చెట్లుకు ఉరి వేసుకుని, మరణించినట్టు గుర్తించారు. మృతుని భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు మందస ఎస్ఐ కె. కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వంగరలో రిపబ్లిక్ డే



**వంగర, జనవరి 26 (వార్త):** మండలంలో 76వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లోపింటి త్రినాథరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ డి.ధర్మరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం ముద్దాడ రమణమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్ శంకర్, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ సాంబశివరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి టి.కన్నబాబు, ఈవోపీఆర్డి కెల్ల రామారావు, ఏఎస్ఐలు ప్రసాద్, సన్యాశి నాయుడు, డిటి రమణారావు, ఆర్ఐ రామారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### టెన్త్‌లో ప్రతిభ చూపిన

## విద్యార్థులకు సాయమందిస్తా

**పలాస, జనవరి 26 (వార్త):** పలాస మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ప్రతిభ చూపిన టెన్త్ విద్యార్థులకు రూ.50వేలు ఆర్థికసాయం అందిస్తానని పలాస మండల తెలుగుయువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు ఆదివారం బొడ్డపాడులో ఒక ప్రకటన చేశారు. బొడ్డపాడు ఉన్నత పాఠశాల, సచివాలయంలో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పోతనపల్లి గుణవతి, ఉపాధ్యాయరాలు తులసి, హెచ్ఎం వీర్రాజు, పిడి రాంజీ, ఉపాధ్యాయులతో పాటు గర్తం తులసిరావు, మురుపింటి ధనలక్ష్మి, బొడ్డు దుష్యంత్, మురుపింటి కుమార్ రాజ్, సారా జోగారావు, మామిడి కమల, రెయ్య పాపారావు, బొడ్డు జగన్, రాజాం గుణవంతు, పోతనపల్లి ఆనందరావు, గేదెల చిన్నారావు, గేదెల నారాయణ, తామాడ అప్పారావు, పుచ్చ దుర్యోధన, బొడ్డు శ్రీను, బైనపల్లి భీమారావు, బైనపల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సిగిలిపల్లి



**టెక్కలి, జనవరి26 (వార్త):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా టెక్కలి మండలం తొలుసురుపల్లి గ్రామానికి చెందిన సభ్యుడిగా సిగిలిపల్లి మదన్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా విద్యార్థుల్లోనూ జాతీయ భావాన్ని పెంపొందిస్తూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని తెలిపారు.

## వంగర సెక్టార్ అంగన్వాడీ సూపర్ వైజర్ రజనీదుర్గకు అవార్డు

**వంగర, జనవరి 26(వార్త):** జిల్లాలో ఉత్తమ అంగన్వాడీ సూపర్ వైజర్ జీ.రజనీ దుర్గ ఎంపికయ్యారు. విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా శాంతకుమారి



**సోంపేట, జనవరి 26 (వార్త):** సోంపేట మేజర్ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మల్లా శాంతకుమారి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. జిల్లా స్వప్నిల్ దినకర్ చేతులు మీదుగా ఆదివారం ప్రశంసా పత్రం అందుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా శ్రీధర్ పాత్రో



**పలాస, జనవరి 26(వార్త):** పలాస మండలం లోత్తూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నెపు శ్రీధర్ పాత్రోకి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం శ్రీధర్ పాత్రో మాట్లాడుతూ ఈ అవార్డు బాధ్యత పెంచిందన్నారు. మరింత బాధ్యతతో కృషి చేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. పాత్రోకు అవార్డు రావడం పట్ల తోటి ఉపాధ్యాయులు, స్థానికులతో పాటు ఆయన స్వగ్రామం పలాస నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ముువ్వన్నెల రెపరెపలు



**శ్రీకాకుళం క్రైం, జనవరి 26 (వార్త):** జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి కేవీ రమణ, డీఎస్పీలు సీహెచ్ వివేకానంద, వి.వి.అప్పారావు, ప్రసాద్‌రావు, ఎల్.శేషాద్రి ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తండేవలస జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం కార్యాలయంలో పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్, అదనపు ఎస్పీ కేవీ రమణ జాతీయ జెండాను ఎగురవేశారు.

### పోలీసులకు ప్రశంసా పత్రాలు



శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చి, మెరుగైన సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్ గోపీనాథ్, జె.ఆర్.పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.అవతారం, క్లూస్ టీం ఎస్సై భరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ సింగ్, అప్పన్న, రామారావు, భాస్కరరావు, రమణ, సింహాచలం, రమణమూర్తి, మాధవరావు, వెంకటరమణ, తులసమ్మ, పోలీస్ కానిస్టేబుల్ రవికుమార్, శ్రీనివాసరావు, రాధాకృష్ణ, లోకేష్, ప్రసాద్, జగన్ మోహన్, షణ్ముఖరావు, రామారావు, నరేష్ కుమార్, హరేష్ కుమార్, హోంగార్డ్స్ రాజ్యలక్ష్మి, పైడిరాజు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వీరిని కలెక్టర్‌తో పాటు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందించారు.

### బీజేపీ కార్యాలయంలో..



76వ గణతంత్ర దినోత్సవాన్ని బీజేపీ శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ శ్రీకాకుళం అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, అట్టాడ రవి బాబ్జి, పైడి వేణు గోపాలం, చల్లా వెంకటేశ్వరరావు, శవ్వన ఉమామహేశ్వరి, బైపల్లి రాజేశ్వరి, చింతపలి దుర్గరావు గాంధి, చింతాడ భూషణ్, టేకు మాధవ్ పొన్నాడ





సంజీవ్, పారనంది విజయ్ కుమార్, నల్లాన ప్రసాద్, కోరాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో..

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పరిపాలన భవనంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్ రావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి బి.మల్లేశ్వర రావు, ట్రెజరర్ కనుగుల శ్రీనివాస్, సభ్యులు చిన్మయరావు, కళ్యాణ్ చక్రవర్తి, కళ్యాణ్, పరిపాలన అధికారి ఎ.నర్సింగరావు, మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రిపుల్ ఐటీలో..



రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహనకృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదల రవి,ఎఫ్.ఓ వాసు, వెల్ఫేర్ డీన్ రవి, అకౌంట్ ఆఫీసర్ మోహనరావు, యోగ అధ్యాపకులు డాక్టర్ పాపారావు, అధ్యాపకులు ముకుందరావు, క్యాంపస్ 2 ఇన్చార్జి సాగర్, సింహాచలం, యోగ అధ్యాపకులు అర్చన, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం రాజు, దిలీప్, ఉద్యోగులు సహ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సమాచార శాఖలో...

76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కె బాల మాన్ సింగ్, డివిజనల్ పిఆర్ఓ ఎన్.రాజు, పిఆర్ఓ సత్య ప్రసాద్, ఎఐఈ పుణ్యావతి, ఏవిఎస్ మురళీ మోహన్, సీనియర్ అసిస్టెంట్ కేశ్వరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో..

కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఏవో సూర్యనారాయణ, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



### ఎల్ఎన్‌పేట పాఠశాలలో..



**ఎల్ఎన్‌పేట, జనవరి 26 (వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల, గ్రామ సచివాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు లయన్ డా.ఎం.కె.మిశ్రో, సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి జయమోహన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శిమ్మ మోహనరావు, విద్యా కమిటీ చైర్మన్ క్రిష్ణ, విద్యా కమిటీ సభ్యులు ఓనామో పాణిగ్రాహి, కోఅప్షన్ సభ్యుడు రామనాథ్ మహా పాత్రో, గ్రామ పెద్దలు ముగడ జనార్ధనరావు, పైల సవర రాజు, ఉపాధ్యాయులు ఉపేంద్ర, సచివాలయం సిబ్బంది భాస్కర్, భాగ్యలక్ష్మి, గ్రామస్తులు అప్పలనాయుడు, ఈశ్వరరావు, మనోజ్, తిరుపతి, మాధవ, నర్సింహ పాణిగ్రాహి, వినోద్ పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గంజాయి స్వాధీనం



**ఇచ్ఛాపురం, జనవరి26 (వార్త):** ఇచ్ఛాపురం రూరల్ పీఎస్ పరిధిలో ఎం.తోటూరు ఎల్‌సీ గేటు వద్ద ముగ్గురిని నుంచి 3.200 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, ఒక మోటారు సైకిల్‌ను ఆదివారం స్వాధీనం చేసుకున్నామని సీఐ చిన్నంనాయుడు తెలిపారు. ఒడిశాలోని నూతన్ ఘడ గ్రామ పరిధిలో గల కొండ ప్రాంతాల్లో ఈ గంజాయిని ఈ ముగ్గురు వ్యక్తులు కొనుగోలుచేసి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుకున్నా మన్నారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు.

# నారాయణలో గణతంత్ర వేడుకలు

**శ్రీకాకుళం టౌన్, జనవరి 26 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని సూర్య మహల్ వెనుక ఉన్న నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.









## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మెళియాపుట్టి జనవరి 26 (వార్త):** మెళియాపుట్టి మండలం, జాడుపల్లి గ్రామం గ్రామానికి చెందిన నిక్కల అప్పలస్వామి 24 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా జాడుపల్లి గ్రామ సమీపంలో పట్టుకున్నట్టు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. రిపబ్లిక్ డే రోజున మద్యం షాపులు బంద్ చేసినప్పటికీ సదరు వ్యక్తి మద్యం తరలిస్తుండగా పోలీసులు ఆదివారం జాడుపల్లి వద్ద పట్టుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు అప్పలస్వామిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



# సత్యసాయి విద్యావిహార్‌లో రిపబ్లిక్ డే

**పలాస, జనవరి 26, (వార్త):** రామకృష్ణపురంలోని సత్యసాయి విద్యావిహార్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉప అధ్యక్షులు తాలాసు శ్రీను, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉపాధ్యాయులు లింగరాజు, మురళి, సూర్యతేజ, దాలేటి, వ్యాయామ ఉపాధ్యాయులు, కిరణ్, దేవరాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

### పలాస కోర్టు ఆవరణలో..

76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ జెండా ను ఇంచార్జ్ మెజిస్ట్రేట్ సిహెచ్ హరిప్రియ ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, పోలీస్‌లు పాల్గొన్నారు.





## ఎన్‌పిఎఫ్ఎఎంను తిరస్కరిస్తూ..

# అసెంబ్లీలో తీర్మానం ఆమోదించండి

**పలాస, జనవరి26(వార్త):** వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన జాతీయ విధాన కార్యాచరణ (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. కాశీబుగ్గలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మక రైతు ఉద్యమం తరువాత కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను కొత్త వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాతో ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్ర అసెంబ్లీలు ఈ విధానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి ప్రధానమంత్రికి సమర్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 8, 9 తేదీల్లో ఈ విధానానికి వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులందరి ఇళ్లు, కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ద్వారానే ఒత్తిడిని తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, ఎఐకేయం జిల్లా నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు కుత్తుం దుష్యంత్, దున్న శ్రీనివాస్,




నాగేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు యం. వినోద్, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఐఎఫ్‌టియు నాయకులు బర్ల గోపి, ఏఐకెయంయస్ నాయకులు అప్పయ్య, పలు ప్రజా సంఘాల నాయకులు పోతనపల్లి కామేశ్వరరావు, శ్రీను, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా వెంకన్న

**వంగర, జనవరి 26 (వార్త):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న దుప్పట్ల వెంకన్నకు జిల్లాస్థాయి ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఆదివారం విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డిఎంఅండ్ హెచ్వో చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో సంగాం గ్రామానికి హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వెంకన్నను ఉత్తమ హెల్త్ అసిస్టెంట్‌గా ఎంపిక చేయడం పట్ల వైద్యాధికారులు దయాన, సిహెచ్ జ్యోతి, ఇటు గ్రామస్తులు, తోటి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తమ 104 డ్రైవర్‌గా రామారావు



**సోంపేట, జనవరి 26 (వార్త):** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోంపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో 104 వాహనం సీనియర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ బొర్ర రామారావు అత్యుత్తమ సేవలకు అభినందిస్తూ అరబిందో యాజమాన్యం బెస్ట్ డ్రైవర్‌గా ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ వుండ్కర్ చేతుల మీదుగా బెస్ట్ డ్రైవర్ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.

## ఉత్తమ సర్వేయర్‌గా తిరుపతి



**కొత్తూరు,జనవరి 26 (వార్త):** కొత్తూరు మండలం పారాపురం గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న అల్లు తిరుపతిరావు ఉత్తమ ఎంప్లాయి అవార్డు దక్కింది. ఈ అవార్డును కొత్తూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో భాగంగా తహసీల్దార్ రవిచంద్ర చేతుల మీదుగా అల్లు తిరుపతిరావుకి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

## వైసీపీ పలాస పట్టణ అధ్యక్షులుగా శిష్టు గోపి



**పలాస, జనవరి 26(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి, సీనియర్ నాయకులు శిష్టు గోపి నియమితులయ్యారు. శనివారం కాశీబుగ్గ ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైసీపీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా పట్టణ వైసీపీ అధ్యక్షులుగా శిష్టు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి పట్టణ వైసీపీ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని శిష్టు గోపి అన్నారు. మాజీ పట్టణ అధ్యక్షులు, 18వ వార్డు కౌన్సిలర్ సనపల సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పీవీ సతీష్, బడగల బాలచంద్రుడు, మహిళా ప్రతినిధి సుజాత పండా, కౌన్సిలర్లు దున్న సత్యం, బెల్లాల శ్రీను, గుజ్జు జోగరావు, కర్రీ మాధవ్, సవర సోమేష్, పప్పాల ప్రసాద్, పిచ్చుక అజయ్, అంబటి ఆనంద్, జోగి సతీష్, బోనెల రాము, కో అప్షన్ సభ్యులు త్యాడీ, బమ్మిడి సంతోష్, నాయకులు మొదలవలస మన్మధరావు, తూముల శ్రీను, గొంద్రు శ్రీను, లక్ష్మణ్, గోపి, సంతోష్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546